# హోమ్ స్వీట్ హోమ్ (4)

మొగుడు కాస్త దురహంకారి. చేతివాటం కలవాడైతే జుట్టు ముడి వేసుకునే ఇంట్లో తిరగండి కాని ముడివిప్పి వొదులుగా వాల్జడ వేసుకోకండి. గొడుగులు-స్కేళ్ళు. రూళ్ళకర్రలు. బెల్టులు. వెదురుబద్దలు, హాండ్ స్టిక్కులు, పాంకోళ్ళు. పేం బెత్తాలు దగ్గర్లో వుండకుండా చూసుకోండి. పుంజు ఇంట్లో వున్నంతసేపూ "పులి-మేక" ఆడుతున్నామని

గుర్తుంచుకోండి- భోజనం దగ్గర కంచం, చెంబు విసిరేసేవాళ్లైతే దొడ్డి తలుపు ఎప్పుడూ తీసేవుంచటం మంచిది.

స్నానంచేసేటప్పుడు వీపురుద్దుదామనిదగ్గరకెళ్తే నీళ్ళు సరిగ్గా పాళంగా తొరపలేదనో, సబ్బుబిళ్ళ కాకెత్తుకు పోయిందనో, తువ్వాలు తడిగా వుందనో, బనీను అండర్ వేరూ అందించలేదనో చెంబుతో నెత్తిమీట మొట్టగలడు.

భోజనప్రియుడయితే వండినదంతా వడ్డించేస్తేసరి. గుటుకూ గుటుకూ మ్రింగి మరచెంబుడునీళ్ళుత్రాగి త్రేన్చి మంచంమీదపడి గుర్రుపెట్టి నిద్రపోతారు. కాళ్ళు పిసకమంటే పరధ్యాసగా ఎప్పుడూ కూర్చోకండి మంచం మీద. మీపెద్దల్ని తల్చుకుని శ్రీ వెంకటేశ్వరస్వామికి మొక్కుకుని నీపాద కమల సేవయు అన్నట్లు కాళ్ళు పట్టండి. ఒకవేళ కోపంవచ్చి గుండెలమీద తంతే పెల్లికిలా పడతారు. తలమీద దెబ్బ తగలొచ్చు. వుట్టింటినుంచి ఒక టించర్ బెంజాయిన్ సీసా, ఆస్పత్రి దూది కూడా తెచ్చుకోండి. వీపుమీద బెల్టుతోగాని గొడుగు కర్రతోకాని, వెదురు బద్దతోకాని కొడితే తాటరేగి వాతలు తేలొచ్చు. పనిమనిషిని కాస్త మంచిచేసుకోండి. వీపుమీద సున్నపుతేటా, కొబ్బరి నూనె కలిపి రాస్తుంది. అది నవ్వదు. నవ్వకుండా అడపా తడపా ఊరగాయ ముక్కో, పచ్చడో, మిగిలిపోయిన చారో చద్దెన్నమో పెట్టి మచ్చిక చేసుకోండి. దానిమొగుడు దాన్ని నిలువునా అడ్డంగా చీరేస్తూండవచ్చు రోజూ- అది ఆస్టోరీస్ మీకు చెప్ప మిమ్మల్ని విసిగించకుండా ఏ పిండో దిబ్బో ఓరుగుండమో మరపట్టించుకు రమ్మని బజారుకు త్రోలండి. పెంప పగలగొట్టే స్వభావం కలవాడైతే ఒకటి రెండు పడగానే బాత్ రూంలోకి పారిపోయి తలుపు గెడపెట్టేసుకుని హిజ్ మాస్టర్స్ వాయిస్ తగ్గాక స్నానంచేసి నీళ్లోడుతూ శోకదేవతలా బయటకు రండి. తడిబట్టలతో

వున్న అరదానిమీద చేయి చేసుకునే స్వభావం కలవాడైతే చప్పున కాళ్ళమీద పడిపోయి తలనేలనేసి కొట్టుకోండి.

పరమభాగవతోత్తముడు. అనుమానపు పురుషుడు. కాలేజీ లెక్చరరు అయితే ఇమిలిన రెండు మూడు చీరలు కలిపి కట్టుకోండి. ఆ కట్టుకోవడం అతను ఇంటో వున్నప్పుడే.

మీ పూర్వ పుణ్యవశాన పూజాఫలాన ఒకవేళ సినిమాకెళ్తే అక్కడ ముందు మీరు దోక్కోవాలి. అప్పుడు మీకు ప్రతివ్రతా ధర్మాలలో దిట్టమైన పునాదులున్నాయని ఎంత దిగంబర సత్యమైనా ఆ నాట్యాలు. ఆ పాటలు ఆ కేరింతలు ఆ దేవతా వస్త్రాలు, మిమ్మల్నేమీ చేయలేవని మిమ్మల్నో కంచుకోటగా చూచుకొని మీ ఆయన మురిసిపోతాడు. నిద్రలో వులికిలిపడి లేచి పక్కన పెళ్ళాం వుందో లేదో అని గాబరాపడే అనుమానపు పురుషుడి కంటే కోపం వచ్చినప్పుడు వీపు చీరేసి ఎండేసినా. చీకటి పడగానే అవ్వాపే గాఢమైన అనురాగంతో మూతీ ముక్కూ నాకేసి ముద్దులాడే మగాడే నయం। చింతపండూ బెల్లం కలిపి అరచేతిలో వేసుకొని నాకినట్లుంటుంది. వీపు తూట్లుపడినా ఫరవాలేదు కాని మనసు చింకి చేట కాకూడదు.

పైన జెప్పినవన్నీ తెలుగు మొగుళ్ళ లక్షణ గుణ దీపికలోనివి. పైకి పంచె కట్టి కోటువేసినా సూటువేసి బూటుచేసినా. నల్లనివాడైనా తెల్లనివాడైనా. అందగాడైనా. అరమర లేనివాడైనా చదువుకున్నా. ప్లాకులువేసి గట్టిగా కళ్ళకు జోడు బిగించినా లోపల లక్షణ గుణదీపికలో చెప్పిన గుణాలలో కొన్నో ఒకటో ఆరో వుండకుండా వుండవు. పైకి మాటాడినా ఎంత తీపిగా ఇవన్నిమేకవన్నె పులులు. గోముఖ వ్యాఘ్రాలు. పయోముఖ విషకుంభాలు. వాట్ నాట్ ।

మీ వారు భయంకరాచారి కాకపోతే, అట్టే చేవాటుతనం లేకపోతే, మీ సంసారంలో మీది పై చేయి అయినా కాకపోయినా ఇంట్లో ఎప్పుడూ మీ జెండా ఎగుర్తూవుండేలా చూసుకోవాలి.

మీ వారు కొంచెం లావుపాటి సుందరుడైతే బజారు పని పెట్టండి. పటాలకి ఫ్రేములు కట్టించుకు రమ్మనో, టైలరు దగ్గర జాకెట్టు కుట్టించుకు రమ్మనో, ప్రపంచంలో దొరకని రంగు రిబ్బన్లో జాకెట్ గుడ్డో తెమ్మని రోడ్డుమీదికి తోలండి. ఆ రన్నింగు రేస్ వొంటికి మంచిది.

ఇల్లు ఎప్పుడూ ఎక్కడ ఏ వస్తువు వుందో ఎవరికీ అంతు చిక్కనంత బాగా సర్దుతూ వుండండి. టేబిలు, పుస్తకాలు,కుర్చీలు, మీ వారి జోళ్ళు, కళ్ళజోడు, రుమాలు, బట్టలు, టీపాయ్, పెన్నులు, గుండీలు, షూలేసులు ఇక్కడిది వక్కడా అక్కడిది ఇక్కడా పెట్టి మొగుడ్ని గాబరా పెట్టెయ్యండి, అప్పుడాయన మైడియర్ మైడియర్ అని మీ వెనకాలే చచ్చినట్టు తిరుగుతాడు.

ఏకపక్ష నియంతృత్వం ఇంట్లో సాగనియ్యకూడదు. మిశ్రమ ప్రభుత్వాలు తెచ్చినంత గందరగోళం ఇంట్లో తెచ్చిపడెయ్యాలి.

మీ వారికి ఇల్లు నీటుగా వుంచడం ఇష్టమైతే దాన్ని అప్పుడప్పుడు పిచ్చాసుపత్రిలాచేసి నిస్సహాయతగా ఫిట్లొచ్చినట్లు పడిపోండి.

కుంపటి వెలిగించి కాఫీ పెట్టి ఇస్తాడు.

తన ప్రోగ్రాములు మార్చుకుంటాడు.

మీ వారికి సెలవు రోజున మార్నింగు షో సినిమాకు మిమ్మల్ని కూడా సత్తరకాయలా వెంటేసు వెళ్ళకుండా తిరిగే అలవాటుంటే ఆ రోజు తలంటు ప్రోగ్రాం పెట్టండి, గోడకు మేకులు కొట్టమనండి, మంచానికి వార్నిష్ వేయమనండి పిల్లల్ని ఆడించమనండి, లేకపోతే పిల్లలకి చదువు చెప్పమనండి. మొగుడికి హోం వర్క్ ఇస్తూండాలి.

పొరపాటున వంట ఇంట్లోకి వస్తే-వంట చేసి చూడు అని పొయ్యి దగ్గరో పిండి రుబ్బడం దగ్గరో కూర్చోబెట్టి మీరు గోడదగ్గర బిందె బోర్లించి పక్కింటి పిన్నిగారితో బాతాఖాని పెట్టండి. ఉల్లిపాయలు తరిగించండి లేకపోతే పచ్చిమిరపకాయలు ముచికలు తీయమనండి.

వేడినీళ్ళు కాచి పిల్లలకు స్నానాలు చేయించడం బట్టలు తొడగడం ప్రాక్టీసు చేయించండి. ఇలా మెల్లి మెల్లిగా కజ్జాకోరు, స్ట్రిట్ సింగర్, మాన్ ఆఫ్ డిసిప్లిన్‌ను, కల్లబ్బు పురుషుడ్ని హోమ్ బర్డ్ (ఇంటి పిట్టను) చేసి కట్టిపడెయ్యాలి

మీకు డబ్బు అవసరం వుంటుంది - చేతిలో కానీ వుండదు, అప్పుడు లోయర్ క్లాసు లేడీ సైతే చీర చెంబు కంచం తాకట్టుపెడాతారు. పని మనిషికి చిల్లర మల్లర వాళ్ళకు వడ్డీమీద అప్పులిస్తారు. అదంతా నాన్సెన్స్ - మీ వారి జేబూలో పర్సుతీసి అందులో కొన్ని నోట్లు ఇక్కడా అక్కడా మూలల్లో గుచ్చెయ్యండి, కొంత చిల్లర జేబుల్లో గుమ్మరించేయ్యండి, అప్పుడా ఆకర్ణాంత విశాలలోచనుడు "ఈ జేబులో డబ్బు లేవే(" అని గోలచేస్తాడు. నాకేం తెలుసు సరిగా చూసుకోండి అని వార్నింగు ఇవ్వండి. మళ్ళీ నెలాఖరులోనో చాకలికి బట్టలు వేసేముందో జాగ్రత్తగా చొక్కాలు పంట్లాలు జేబులో తడిమి చూడండి. కాశీవర్సు అనుకుని పైట పడేశాక అందులో తప్పకుండా కార్నర్సులో నోట్లు దొరుకుతాయి. అవే మళ్ళీతీసి వారికే స్వల్పవడ్డీమీద అప్పు యివ్వండి.

నెలాఖర్లో ఒక సిగిరెట్ ప్యాకిట్ ఖరీదు అప్పిచ్చినా కాని మీ నిజభర్త మీ కాళ్ళ మీద పడిపోతాడు.

ట్రయి చేసి చూడండి.

(ఎందుకేనా మంచిది అన్నీ ఒక్కమారు ప్రయోగించండి. ఒకటి తర్వాత ఒకటి— ఏక్ కా బాద్ ఏక్।)